మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 1.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 297 ‖ వెల (Price) రూ.6.50

సోమవారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 6-29. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి రాత్రి 9-10 వరకు. నక్షత్రం: మూల రాత్రి 11-12 వరకు. వర్జ్యం: రాత్రి 9-36 నుంచి రాత్రి 11-13 వరకు. రాహుకాలం: ఉదయం 7-43 నుంచి ఉదయం 9-15 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-33 వరకు, పునర్ దుర్ముహూర్తం పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-44 నుంచి సాయంత్రం 6-21 వరకు.

## • ఆత్మహత్యలు వద్దు..

తెలంగాణలో పంటలు ఎండిపోతాయని, రైతులిట్లా ఆత్మహత్యలు చేసుకుంటారని నేను ఎన్నడూ ఊహించలేదు. వందరోజుల్లో 200 మంది రైతులు బలయ్యారు. దండంపెట్టి వేడుకుంటున్న. రైతన్నా.. దయచేసి ఆత్మహత్య చేసుకోవద్దు. బీఆర్ఎస్ మీ కోసం కొట్లాడుతది.. అందరం కలిసి ఈ ప్రభుత్వాన్ని నిలదీద్దాం!!



'ఎకరానికి యాభైవేలు పెట్టుబడి పెట్టినం. రెండు నెలల్లో పన్నెండు బోర్లేసినా లాభం లేకపోయింది. ఊరు సగం ఊడ్సుకుపోయింది' అంటూ ఆవేదన చెందిన సరోజినమ్మ (సూర్యాపేట మండలం యర్కారం మహిళారైతు)ను ఓదారుస్తున్న కేసీఆర్

## 100 రోజుల్లోనే 200 మంది రైతుల బలి

ఆనాడు కరెంటు పోతే వార్త. ఇయ్యాల కరెంటు ఉంటే వార్త. ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? ప్రజలందరికీ 24/7 కరెంటును అద్భుతంగా సప్లయ్ చేసిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే. అలాంటి రాష్ట్రానికి ఏం చెదలు పట్టింది? 100 రోజుల్లోనే ఇంత అస్తవ్యస్తం ఏంది? 200 మంది రైతులు చనిపోవుడేంది? ఇందులో ఉన్న తమాషా ఏంది? కొత్తగా నడిపించేది ఏం లేదు. మొద్దులు మోసేది లేదు. కట్టెలు కొట్టేది లేదు. కొత్తగా గడ్డపారలు పట్టి తవ్వేదిలేదు. ఉన్నది ఉన్నట్టు నడిపించలేని అసమర్థత ఏంది? అశక్తత ఏంది? కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి కదా. దానిని నడిపించే తెలివిలేకపోతే ఎట్లా? దీన్నిబట్టి మనకు స్పష్టంగా అర్థమైతున్నది ఏందంటే..

ఇప్పుడు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పార్టీ, ప్రభుత్వానిది అసమర్థత, అవివేకం, తెలివితక్కువతనం, అవగాహన రాహిత్యం, దేన్ని ఎట్లా వాడాల్నో తెలియని అర్భకత్వం.



బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ బిందెపట్టుకుని బయటకు రాని ఆడబిడ్డలు ఇప్పుడు మళ్లీ నీళ్ల కోసం తండ్లాడుతున్నారు. ఊర్లల్ల మళ్లీ జనరేటర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, స్టెబిలైజర్లు వచ్చినయ్. మోటర్లు కాలిపోతున్నాయ్. పట్టుగొమ్మల్లాంటి పల్లెసీమల్లో బోరుబండ్ల హోరు వినిపిస్తున్నది. హైదరాబాద్‌లో ట్యాంకర్లు బారులు తీరుతున్నయ్. పదేండ్లుగా మాయమైనవన్నీ మళ్లీ ప్రత్యక్షమైనయ్. ఇదీ కాంగ్రెస్ నిర్వాకం.

రైతులంటే ఈ ప్రభుత్వానికి పట్టింపే లేదు. పంటలు ఎండుతున్నా ఎమ్మెల్యేలు రారు. మంత్రులకు తీరిక లేదు. ఇక ముఖ్యమంత్రికి ఢిల్లీ యాత్రలే సరిపోతున్నయ్. ఇదీ కాంగ్రెసోళ్ల వ్యవహారం.



## రైతన్నా.. నేనున్నా..

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో ఆదివారం ఎండిన పంటలను పరిశీలించి.. ఆవేదన చెందుతున్న రైతుకు ధైర్యం చెప్తున్న కేసీఆర్

# చేతగాని సర్కారిది

తన మనసెప్పుడూ తెలంగాణతోనే ఉన్నది..
గత 23 ఏండ్లుగా!

తానెప్పుడూ తెలంగాణ ప్రజల్లోనే ఉన్నాడు..
ఉద్యమ నాయకుడిగా!

పోరుబాటలో ఉన్నా, అధికారంలో ఉన్నా,
ఎన్నికల్లో గెలిచినా, ఓడి పదవి దిగినా,
వెంట ఎందరున్నా, ఎవ్వరూ లేకున్నా,

అతనున్నది మాత్రం తెలంగాణతోనే!
తెలంగాణ నమ్ముకున్నది ఆయననే!

తెలంగాణ రైతుల్లో తానొక రైతు!
తెలంగాణ ఆడబిడ్డలకు అన్న!
మోడువారిన బతుకు బాటలో
ఉద్యమ దీప్తి వెలిగించినా...
బీడువారిన పొలాల మీదికి
నదీ జలాలను నడిపించినా...
తెలంగాణ బతుకుకు అతనే ఒక ఆశ!



జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో నీళ్లు లేక ఎండిన వరికంకులను చూపించి కేసీఆర్‌కు తమ గోసను వివరిస్తున్న రైతు మాలోత్ లక్ష్మణ్

### ఇది కాలం తెచ్చిన కరువు కాదు; కాంగ్రెస్ తెచ్చిన కరువు

### పంటలను ఎండబెట్టింది ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారే

### ఎండిన ప్రతి ఎకరాకు 25 వేల పరిహారం ఇవ్వాల్సిందే

### అన్నదాత కోసం మేమున్నం.. రాష్ట్రాన్ని రణరంగం చేస్తం

## గర్జించిన కేసీఆర్.. కాంగ్రెస్ సర్కారు తీరుపై యుద్ధభేరి

తాను తెచ్చిన తెలంగాణ, తాను అభివృద్ధి చేసిన తెలంగాణ నాలుగు నెలలు గడవక ముందే ఆగమై పోవడం చూసి చలించిన కేసీఆర్ మరోసారి నడుంబిగించారు. ఎడారిలా మారిన పొలమే రణ సీమగా, ఎండిన వరిగడ్డి పోచలే పాశుపతాస్త్రంగా మార్చుకుని తెలంగాణ రైతాంగం కోసం సమర శంఖం పూరించారు. నీళ్లు లేని చేలను, రైతు కంట కన్నీళ్లను చూడలేక అ-రాజకీయాన్ని హెచ్చరిస్తూ రైతుకు సాయంగా కదిలారు!

- ఉన్నవి కూడా ఇవ్వలేని అసమర్థులు వాళ్లు
- నా తెలంగాణ నాలుగు నెలల్లోనే ఆగమైంది
- పదేండ్లలో పోయిన దారుణాలన్నీ వచ్చినయ్
- ఎమ్మెల్యేలు, మంత్రులేరి? పొలాలకు రారేం!
- ముఖ్యమంత్రికి ఢిల్లీ యాత్రలతోనే సరిపాయె
- రుణమాఫీ ఏది? 15 వేల భరోసా ఎక్కడ?
- 500 బోనస్ ఇంకెప్పుడు?.. కేసీఆర్ నిప్పులు
- జనగామ, సూర్యాపేటలో పంటల పరిశీలన



మీరు లేరు.. అంతా ఆగమైపోతాంది సారూ..! నీళ్లు లేక నెల కిందటనే రెండెకరాలు ఎండినయ్. పంట పసులు మేసినయ్. ఇప్పుడు ఆరెకరాలు ఎండింది. లక్షా 82వేలు పెట్టి నాలుగు బోర్లేసినా లాభం లేకపాయె. పెట్టుబడికి తెచ్చిన రూ.3 లక్షల అప్పు మీద పడ్డది. నాలుగో తారీఖున కొడుకు రాజేందర్ పెండ్లి పెట్టుకున్నం. బిడ్డ పెండ్లప్పుడు అప్పు అయ్యింది. పంట పండితే సంబురంగా లగ్గం చేయాలనుకున్న. ఇప్పుడు చేతిలో చిల్లి గవ్వలేదు!

– కొడుకు పెండ్లికార్డును కేసీఆర్ చేతిలో పెట్టి వెక్కివెక్కి ఏడ్చింది అంగోత్ సత్తమ్మ. ఆమెకు ధైర్యం చెప్పిన కేసీఆర్.. 5 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. రంది లేకుండా పెండ్లి జరిపించాలని చెప్పారు.

## మిస్టర్ చీఫ్ మినిస్టర్..! యాడ పన్నవ్?

- చిల్లర డ్రామాలతో కాళేశ్వరం ప్రాజెక్టును భ్రష్టుపట్టిస్తరా?
- రాజకీయాలు చేసుకుంటూపోతే రాష్ట్ర ప్రజలేం కావాలి?
- కుక్కల్ని, నక్కల్నీ గుంజుకొని సంకలు గుద్దుకొనుడుకాదు
- పంటలెండుతుంటే కనీసం సమీక్ష ఎందుకు చెయ్యలె?
- డిసెంబర్ 9న చేస్తామన్న 2లక్షల రుణమాఫీ ఏమైంది: కేసీఆర్

హైదరాబాద్, మార్చి 31 (నమస్తే తెలంగాణ): ఉద్యమ గొంతుక రైతు బాధై ధ్వనించింది. ప్రగతి సూచిక రాజకీయ పాచికలను ధిక్కరించింది. పనితీరు నిరూపించుకునేందుకు కొత్త ప్రభుత్వానికి 4 నెలల సమయమిచ్చి, మౌనంగా వేచి చూసిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతన్నకు బాసటగా రంగంలోకి దిగారు. కరువు కోరల్లో చిక్కుకున్న అన్నదాతకు ధైర్యం చెప్పేందుకు ముందుకు కదిలారు. అన్నీ సిద్ధంగా ఉన్నా అమలు చేయలేని చేతగాని, చేవలేని, అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్లే ఈ కరువు వచ్చిందని కదనభేరి మోగించారు. తెలంగాణలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే రోజు మళ్లీ వస్తుందని తాను ఎన్నడూ అనుకోలేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కష్టం శాశ్వతం కాదని, రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని దండం పెట్టి నిండు మనసుతో వేడుకున్నారు. జనగామ, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో కేసీఆర్ ఆదివారం పర్యటించారు. బాధిత రైతులతో › 4వ పేజీలో

**బోనస్‌పై పోరుబాట**

రైతుల పక్షాన రేపు కలెక్టర్లకు వినతిపత్రాలు

6న నియోజకవర్గాల్లో రైతు నిరసన దీక్షలు

**5న కరీంనగర్‌కు కేసీఆర్**

ఎండిన పంటల పరిశీలన..

రైతులకు భరోసా › 4



**హెచ్1బీ మరింత భారం**

వలసేతర వీసా ఫీజులను భారీగా పెంచిన అమెరికా

నేటి నుంచే అమల్లోకి.. › 7

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 51 | Ex Farm Live Bird kg 127 | Dressed with Skin kg 216 | Retail Live Bird kg 149 | Skin Less kg 246

Conditions Apply. Issued in the interest of consumers

## పోలీసులపై పోడు రైతుల దాడి

**ఏండ్ల తరబడి 2 వర్గాల మధ్య పంచాయితీ.. పరిష్కరించేందుకు వెళ్లగా గిరిజనుల దౌర్జన్యం**

**సీఐ సహా ముగ్గురు పోలీసులకు గాయాలు.. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో ఘటన**

సత్తుపల్లి, మార్చి 31: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు పంచాయతీ పరిధిలోని చంద్రాయపాలెంలో ఏండ్ల తరబడి పోడు భూముల పంచాయితీ కొనసాగుతున్నది. ఇదే విషయమై ఆదివారం గిరిజనుల మధ్య ఘర్షణ తలెత్తింది. సమాచారం అందుకున్న పోలీసులు అడ్డుకునేందుకు › 10వ పేజీలో



పోలీసు వాహనాన్ని చుట్టుముట్టిన గిరిజనులు

## సమాచారం లేదు! సమాధానమివ్వం!

గురుకుల పోస్టుల నియామకంపై ఆర్టీఐ అర్జీదారులకు ట్రిబ్ విచిత్ర సమాధానం

ఫలితాల వెల్లడి నుంచి పదుల్లో పిటిషన్లు

జీఆర్ఎల్ జాబితా కోరుతున్న అభ్యర్థులు

రిక్రూట్‌మెంట్ పూర్తయ్యాకే ఇస్తాం › 10

గురుకుల అభ్యర్థులకు తేల్చి చెప్పిన బోర్డు

**పీహెచ్‌డీ ప్రవేశాలు యూజీసీ చేతుల్లోకి**

నెట్ స్కోర్ ఆధారంగానే నిర్ణయం

ఇప్పటికే అన్ని వర్సిటీలకు లేఖలు › 10

## కడియం టికెట్‌పై పీటముడి!



- శ్రీహరి అభ్యర్థి అయితేనే టికెట్ అంటూ కాంగ్రెస్ మెలిక?
- ఒప్పుకుంటే మల్లు రవిని మార్చే యోచనలో అధిష్ఠానం
- నాగర్‌కర్నూల్ టికెట్ పరిశీలనలో నంది శ్రీహరి పేరు
- మాదిగ సామాజిక వర్గంవైపే కాంగ్రెస్ నాయకత్వం మొగ్గు
- వరంగల్‌లో తెరపైకి మళ్లీ పసునూరి దయాకర్, దొమ్మాటి
- ఖమ్మం నుంచి రఘురామిరెడ్డి?.. కొలిక్కిరాని ఎంపిక
- సీఈసీ భేటీ నేటికి వాయిదా.. హైదరాబాద్‌లోనే రేవంత్

హైదరాబాద్, మార్చి 31 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ బిగ్‌షాక్ ఇచ్చినట్టేనని ఆ పార్టీ వర్గాల తాజా సమాచారం. తన కూతురు కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఆశించి కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం తెలిసిందే. అయితే, కావ్యకు కాకుండా శ్రీహరి అభ్యర్థి అయితేనే టికెట్ ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా మెలిక పెట్టినట్టు తెలిసింది. అంతేకాకుండా ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగాల్సి ఉంటుందనే షరతు పెట్టినట్టు కాంగ్రెస్ ఢిల్లీ వర్గాల తాజా సమాచారం. ఒకవేళ కడియం శ్రీహరి అందుకు అంగీకరించని పక్షంలో వరంగల్ › 10వ పేజీలో